**ఫారము నెం-VI (ఎ)**

**[భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 11(1) మరియు రూలు 19 (1) క్రింద]**

**ప్రాధమిక ప్రకటన**

ఆర్.క.నెం. 67/2026/సి. ఆర్. డి. ఏ. (అడ్మిన్) వెంకటపాలెం, తేది: / /2026

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరిచిన భూములను ప్రజాహిత కార్యక్రమముల నిమిత్తము, అనగా **"అమరావతి రాజధాని నగర ప్రాజెక్ట్‌లో భాగముగా ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వర్క్స్ నిమిత్తం"** అవసరమని **గుంటూరు** జిల్లా కలెక్టరు వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టం భూసేకరణ, పునరావాసం మరియు పునఃస్థాపనలో న్యాయపరమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టం లోని విభాగం 11(1) లో ఉన్న నిబంధనల మేరకు ఈ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరికీ తెలియచేయు నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని నగర ప్రాజెక్ట్ నిమిత్తము సామాజిక ప్రభావ అధ్యయనాన్ని మేమో నెం. REV01-LANAOLAND/370/2025-LANDS-V, తేది. 06-11-2025 ద్వారా మినహాయించియున్నారు.

చట్టంలోని సెక్షన్ 43(1) మేరకు ప్రభావిత వ్యక్తుల సహాయ పునరావాస చర్యలు చేపట్టుట కొరకు ప్రభుత్వ ఉత్తర్వు నెం. 1 రెవిన్యూ (భూ.సే) శాఖ తేది. 02.01.2015 నందు ఇవ్వబడిన ప్రకటన ద్వారా సంయుక్త కలెక్టరు గారు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ గా నియమించబడినారు.

చట్టములోని సెక్షన్ 12 ద్వారా లభ్యమైన అధికారముల మేరకు గుంటూరు జిల్లా కలెక్టరు వారు డిప్యూటి కలెక్టరు మరియు భూసేకరణ అధికారి, సి.ఆర్.డి.ఎ భూసేకరణ యూనిట్, కలెక్టరేట్, గుంటూరు వారికి, వారి సిబ్బందికి, మరియు పనివారికి పై సెక్షన్ లో కల్పించబడిన అధికారములను వినియోగించుటకు అధికారం ఇవ్వబడినది.

భూ సేకరణ చట్టం 2013 లోని విభాగం 11(4) ప్రకారం కలెక్టర్ వారి ముందస్తు అనుమతి లేకుండా ఈ భూములపై ఎటువంటి లావాదేవీలు అనగా అమ్మకం, కొనుగోలు చేయుట లేక ఋణములు తీసుకొనుట ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి ఎవ్వరు చేయకూడదని తెలియచేయడమైనది.

ఈ భూసేకరణ పై ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఆసక్తి గల వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించిన 60 దినములలోగా, చట్టములోని సెక్షన్ 15 ప్రకారం నియమిత అధికారి అనగా భూసేకరణ అధికారి మరియు డిప్యూటి కలెక్టరు, సి.ఆర్.డి.ఎ భూసేకరణ యూనిట్, కలెక్టరేట్, గుంటూరు వారి వద్ద దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూల్**

**మండలం :** తుళ్ళూరు **గ్రామం :** వెంకటపాలెం

| క్ర.సం. | సర్వే/ సబ్డివిజన్ నెం. | మొత్తము విస్తీర్ణము (ఎ.లలో) | భూ సేకరణ చేయుచున్న విస్తీర్ణము (ఎ.లలో) | ఆసక్తి గల వ్యక్తుల పేర్లు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు / కట్టడములు / పంటలు మొదలగునవి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | తూర్పు | పడమర | దక్షిణం | చెట్లు | నిర్మాణాలు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | | | | 7 | |
| 1 | 21-A | 2.29 | 0.01 | మంతెనసత్యనారాయణ రాజు | 21-A part | 21-A part | 61 | 22 | - | - |
| 2 | 29-1A | 2.50 | 0.05 | దార్ల భాస్కర రావు | 38 | 29-1A part | 29-1A part | 60 | - | - |
| 3 | 59-A3 | 1.25 | 0.3 | తుమ్మా ఉమామహేశ్వర రెడ్డి S/o రోశిరెడ్డి | 59-A2 | 48 | 59-A3 part | 59-A3 part | - | - |
| 4 | 113 | 3.70 | 0.105 | మువ్వ సుబ్రహ్మణ్యం | 113 part | 113 part | 113 part | 113 part | - | - |
| 5 | 113 | 3.70 | 0.09 | కె.లలిత లక్ష్మి నారదుల లక్ష్మి ఎం. వెంకటేశ్వర రావు | 113 part | 113 part | 113 part | 156 | - | - |
| 6 | 142-1 | 0.94 | 0.025 | పిట్టల నాగ శేషుకుమారి W/o శివ సీతారామయ్య | 142-1 part | 142-1 part | 142-2 | 142-3B | - | - |
| 7 | 142-3 | 0.47 | 0.02 | ముస్లిం స్మశాన స్థలము | 144 | 142-2 | 142-3B part | 238 | - | - |
| 8 | 179-B | 2.08 | 0.69 | లైలా హెర్బల్ ప్రై.లి. | 179-B1A | 179-B1A | మందడం గ్రామ సరిహద్దు | 179-A2 | - | - |
| 9 | 179-C3 | 0.08 | 0.08 | మాదల శ్రీలత | 179-D3 | 179-A2 | 179-A1 | 179-C3 | - | - |
| 10 | 179-D3 | 0.30 | 0.03 | మాదల శ్రీలత | 179-D3 part | 179-A2 | 179-A1 | 238 | - | - |

| క్ర. సం. | సర్వే/ సబ్డి విజన్ నెం. | మొత్తము విస్తీర్ణము (ఎ.లలో) | భూ సేకరణ చేయుచున్న విస్తీర్ణము (ఎ.లలో) | ఆసక్తి గల వ్యక్తుల పేర్లు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు / కట్టడములు / పంటలు మొదలగునవి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | తూర్పు | పడమర | దక్షిణం | చెట్లు | నిర్మాణాలు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | | | | 7 | |
| 11 | 180-2 | 5.11 | 2.27 | మన్నవ ప్రవీణ W/o అప్పాజీ | 180-2A | 181 | 180-10 | 238 | - | - |
| 12 | 231 | 1.46 | 0.7 | పాతూరి జయప్రద W/o శేషగిరిరావు | 227 | 230 | 231 part | 231 | - | - |
| Total మొత్తము | | | 4.37 | | | | | | | |

జిల్లా కలెక్టర్
గుంటూరు.

జాయింట్ కలెక్టర్,
గుంటూరు.

భూసేకరణ అధికారి & డిప్యూటీ కలెక్టర్,
సి.ఆర్.డి.ఎ భూసేకరణ యూనిట్,
కలెక్టరేట్, గుంటూరు.

**ఇందలి నకలు;**

1. రెవిన్యూ డివిజినల్ అధికారి, గుంటూరు వారికి నోటీస్ బోర్డ్ లో ప్రచురించుటకు.
2. జిల్లా రిజిస్ట్రార్, గుంటూరు వారికి నోటీస్ బోర్డ్ లో ప్రచురించుటకు.
3. మండల తహాశీల్దారు, తుళ్ళూరు వారికి భూ రికార్డులు నవీకరణ పరచుటకు మరియు నోటీస్ బోర్డ్ లో ప్రచురించుటకు.
4. జాయింట్ సబ్ రిజిస్ట్రారు, మంగళగిరి వారికి బేసిక్ / మార్కెట్ తాజా విలువల నిమిత్తము మరియ నోటీస్ బోర్డ్ లో ప్రచురించుటకు.
5. స్టేషన్ హౌస్ అధికారి, తుళ్ళూరు వారికి పోలీసు స్టేషన్ నోటీస్ బోర్డ్ లో ప్రచురించుటకు.
6. పంచాయితి కార్యదర్శి, గ్రామ పంచాయితి, వెంకటపాలెం వారికి నోటీస్ బోర్డ్ లో ప్రచురించుటకు.
7. జిల్లా రాజపత్రము లో ప్రచురణార్ధం, వెబ్ సైట్ నందు పెట్టుటకు మరియు రెండు దినపత్రికలలో ప్రచురణ నిమిత్తము.

Digitally signed by
SAIKANTH VARMA CHITTARI MACHAROUTHU
Date: 08-04-2026 15:38:17